# పిల్లలపట్ల జర జాగ్రత్త

## సరదా కోసమని చేసే కొన్నిపనులతో పొంచి ఉన్న ముప్పు





### తల్లిదండ్రులు, పాఠశాలల యజమాన్యాల శ్రద్ధ అవసరం

**గుమ్మడిదల సిరి న్యూస్**

వేసవి దృష్ట్యా ఒంటిపూట బడులు ఆరంభమయ్యాయి. మధ్యాహ్నం సెలవు కావడంతో పిల్లలు ఆటలాడేందుకు బయటకు వెళ్లడం సహజం. బడి వదలగానే పుస్తకాలను మూలన పడేసి ఎంచక్కా ఇల్లు వదిలి సరదాగా ఆడుకునే పిల్లలు ఎంతోమంది ఉంటారు. ఒక్కసారి ఆనందం వెన్నంటే విషాదాలు పొంచి ఉంటాయి. ఈత, బైక్ రైడింగ్, మండే ఎండలు చిన్నారుల్ని ముప్పు తిప్పలు పెట్టేవి వీటి నుంచి పిల్లలను సంరక్షించుకొని చిన్నారులు ప్రమాదాల బారిన పడకుండా చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులు, పాఠశాలల యజమాన్యాలపై ఉంది. ఇంటర్ టెన్త్ పరీక్షలు పూర్తయి పాఠశాలకు ఒంటిపూట బడులు ప్రారంభమైన నేపథ్యంలో పిల్లల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిరి న్యూస్ అందిస్తున్న ప్రత్యేక కథనం

**ఇంట్లో చెప్పరు..**

పిల్లలకు పూర్తి స్వేచ్ఛనిస్తే అది భవిష్యత్తు ఆరోగ్యం పై ప్రభావం చూపిస్తుందని మానసిక నిపుణులు హెచ్చరిస్తున్నారు ఒంటి పూట బడుల సమయంలో పాఠశాలలకు వెళ్లే చిన్నారులు ఇంటికే పరిమిత మవ్వకుండా తోటి పిల్లలతో కలిసి సరదాలకు అలవాటవుతారు. తల్లిదండ్రులు ఎంతవారించినా ఇంటిపట్టున ఉండేందుకు సుముఖత చూపించరు ఇంట్లో చెప్పకుండా సరదా కోసం వెళ్లి ప్రమాదాల బారిన పడుతున్నవారు. ఎంతోమంది ఉన్నారు. మరోవైపు వేసవి ఎండలో తిరగడంతో పిల్లలు ఆనారోగ్యం బారిన పడే ప్రమాదం పొంచి ఉందని వైద్యనిపులు చెపుతున్నారు. ఒంటిపూట బడులనేవి పిల్లల ఆరోగ్య రీత్యా విద్యాశాఖ ఇచ్చిన వెసులుబాటు తల్లిదండ్రులు గుర్తిస్తే ప్రమాదాలను ముందుగానే నివారించవచ్చును.

**బైక్ దొరికితే ప్రమాదాలే...**

ఇంటర్, పదవ తరగతి పరీక్షలు పూర్తి అయిన వెంటనే పిల్లలు ఎక్కువ శాతం సరదాలకు సమయం కేటాయిస్తారు. వేసవిలో పిల్లలు ఇంటికి రాగానే ద్విచక్ర వాహనాలు, కార్లు ఎక్కడ ఉన్నాయో అని వెతుకుతుంటారు. పిల్లల సరదాలను అడ్డుకోకూడదని కొందరి తల్లిదండ్రులు వాహనాల తాళాలను ఇస్తుంటారు. మరికొన్నిచోట్ల చిన్నారులు పెద్దల కళ్ళు కప్పి వాటిని తీసుకెళ్తారు. ద్విచక్ర వాహనాలు, సైకిళ్లపై మోజుతో ప్రమాదాలను కొని తెచ్చుకుంటారు. అతివేగం అపరిమిత డ్రైవింగ్ పై అవగాహన లేకపోవడంతో పిల్లల మరణాలే కాకుండా క్షేత్రగాత్రులుగా మారుతున్నారు. కొందరు జీవితాంతం అంగవైకల్యంతో నరకమును అనుభవిస్తున్నారు.

**మండే ఎండలతో జాగ్రత్త...**

మండే ఎండల వల్ల ప్రతి ఒక్కరు జాగ్రత్త తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పిల్లల వద్దకు వచ్చేసరికి అవేమీ పట్టడం లేదు బడి నుంచి ఇంటికి రాగానే పుస్తకాల బ్యాగును పక్కన పడేసి తమకు ఇష్టమైన ఆటలాడేందుకు స్నేహితులతో కలిసి బయటకు బయలుదేరుతారు. ఎన్ని సెంటీగ్రేడ్ల ఉష్ణోగ్రత ఉన్న వారికి ఏ కోషణ పట్టదు పిల్లల శారీరక స్థితిగతుల దృశ్య ఉష్ణోగ్రత దాటితే చిన్నారులలో ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. 40 డిగ్రీల సెల్సియస్ పైబడి ఉష్ణోగ్రతలో ఆటలాడితే వెంటనే చిన్నారులు అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉంది. సరదా కాస్తా వారికి ఆరోగ్య పరమైన ముప్పు తెస్తుంది. ఎండలు ముదిరితే కొద్ది వడగాలిపులు వస్తాయి అవి మరీ ప్రమాదకరం. వడదెబ్బ బారిన పడకుండా ఉండాలంటే ఎండలో పిల్లలు వెళ్లకూడదు.

**ఈ జాగ్రత్తలు పాటిస్తే మంచిది..**

ఒంటిపూట బడి వదలగానే మధ్యాహ్నం వేల పిల్లల్ని అవసరమైతే ఇంటి నుండి బయటకు పంపించకూడదు. ఇంట్లోనే అత్యధిక సమయం కేటాయించే విధంగా చూసి వీలును బట్టి తల్లిదండ్రులు పిల్లలతో ఎక్కువ సమయం గడిపేందుకు ఇష్టపడాలి ఖాళీ సమయంలో నిత్యం చదివే పుస్తకాలే కాకుండా విజ్ఞానదాయకమైన పుస్తకాలని చదివించేలా ప్రోత్సహించాలి. ఇంటిపట్టున్నే ఉండే పిల్లలకు ఇంటి పనిలో సహాయపడే అలవాటు నేర్పించాలి. పిల్లలు ఇంట్లో మారం చేస్తున్నారని వారిపై కోపం ప్రదర్శించకుండా మంచి మాటలతో సన్మార్గంలో పెట్టాలి పిల్లలు ఇంటి నుంచి బయటకు వెళ్లే సమయంలో తమకు సమాచారం తెలిసేలా చూసుకోవాలి. ఈత సరదా షికార్లు ఎండలో ఆటలు విలువరించి వారిని వేరే వ్యాపకంపై దృష్టి మరల్చేలా చూడాలి. ఇంట్లో ఎక్కువ సమయం కంప్యూటర్ వీడియో గేమ్ టీవీలకు అతుక్కుపోకుండా పుస్తక పఠనం అలవాటును పెంచాలి.

# రోగులకు అత్యవసర సేవలు అందించాలి

**సంగారెడ్డి, ఏప్రిల్ 7 ( సిరి న్యూస్ )**

సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి లో ఎంఆర్ఐ, సీటీ స్కాన్, స్కానింగ్ యంత్రాల సంఖ్య,నిపుణులు సిబ్బంది సంఖ్య పెంచాలని ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. అనిల్ కుమార్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఫోరమ్ అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతు సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ కాలేజ్ కి అనుబంధం కావడం తో సంగారెడ్డి ఆసుపత్రి కి వచ్చే రోగుల సంఖ్య పెరుగుతుందని, ప్రస్తుతం ఉన్న స్కానింగ్ యంత్రాలు సిబ్బంది సేవలు ఆసుపత్రి కి వచ్చే రోగుల కు సరిపోవడం లేదని కొన్ని సందర్భాల్లో రోగులు ఎక్కువ గా వచ్చిన సమయంలో అత్యవసర సేవలు సకాలంలో అందటం లేదన్నారు. కార్యక్రమంలో ఫోరమ్ ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్, శ్రీ జగద్గురు రవిదాస్ మోచి సంఘం సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రాజు మార్కుంది, ఫోరమ్ సభ్యులు సుమన్ పాల్గొన్నారు.



## ముచ్చర్ల - నస్తిపూర్ రోడ్డు మంజూరుకై వినతి

**హత్నూర, ఏప్రిల్ 7 సిరి న్యూస్**



: మండలంలోని ముచ్చర్ల – నస్తిపూర్ గ్రామాలను కలిపే కిలోమీటరు దూరం రోడ్డు మంజూరు చేయించాలని ముచ్చర్ల గ్రామస్తులు సోమవారంనాడు కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజక వర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డికి తమ క్యాంపుకార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ రోడ్డు నిర్మాణం జరిగితే రెండు గ్రామాల సత్సంబంధాలు బాగుండటంతోపాటు ప్రాచీనకాలం నుంచి వెలిసిన శ్రీ శీతలా దేవి ( శ్రీ నల్లపోచమ్మ తల్లి)దేవాలయానికి వచ్చే భక్తులకు ఎంతో సౌకర్యం కానున్నదని, ఒకరైతు తన పొలానికి ఆనుకుని బండ్ల బాటను చెడగొట్టి దారికి అభ్యంతరం చెపుతున్నాడని ఆయనతో చెపపారు. ఈ విషయమై సమగ్రవిచారణ జరిపించి రోడ్డు మంజూరు కు కృషి చేస్తామని రాజిరెడ్డిహామీ ఇచ్చారని గ్రామస్తులు తెలిపారు. రాజిరెడ్డి ని కలిసిన వారిలో తుర్కల ఖానాపూర్ మాజీ ఎంపీటీసీ మీనంపల్లి కిషన్‌రావు, మాజీ సర్పంచ్ బి.అనితా యాదగిరి, గ్రామ పెద్దలు తాల్క శంకరయ్య, రామక్రిష్ణ,సుధాకర్,చాకలి రాజు,మీనంపల్లి సదానందం, సురేష్,మహేందర్,తుడం నర్సింలు, నరేందర్ ,వడ్డే లక్ష్మణ్, శేఖర్, హన్మంతు, సయ్యద్ ఖదీర్, తదితరులు ఉన్నారు.

## ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం

**గుమ్మడిదల రూరల్, ఏప్రిల్ 8 సిరి న్యూస్**



ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా గుమ్మడిదలు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలతో పాటు గ్రామంలో అధికారులు సమావేశాలు నిర్వహించి ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీల ఆరోగ్యం, సుఖవంతమైన ప్రసవం, ప్రభుత్వ ఆసుపత్రుల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో వైద్యాధికారి మధుకర్ శ్రీనివాస్ లక్ష్మి సిబ్బంది ఆయా గ్రామాల ఉపాధ్యాయులుపాల్గొన్నారుద.

## సన్న రేషన్ బియ్యం పథకం ప్రారంభం

**నారాయణఖేడ్ ఏప్రిల్ 7 (సిరి న్యూస్)**



నారాయణఖేడ్ మండల పరిధిలోని పంచాగమ రేషన్ షాప్‌లోసన్న బియ్యం పంపిణీ పథకాన్నినారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి. మాట్లాడుతూ ప్రతి పేదవాడి కళ్ళల్లో ఆనందం చూడాలని ఉద్దేశంతో ఈ సన్న బియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. పేదవాడు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని ఏ ఒక్కరు కూడా ఆకలితో ఉండకూడదనే ఉద్దేశంతో ఈ పథకం ప్రవేశ పెట్టడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్లోళ్ల విఠల్ రెడ్డి. గ్రామ ప్రజలు పాల్గొన్నారు.